నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జవహర్‌నగర్, ఫిబ్రవరి10:11కేవీ సాయిబాబా ఫీడర్ పరిధిలోనిబాలాజీనగర్ ప్రధాన రహదారి, మహం కాళిరోడ్డు, మార్కెట్‌రోడ్డు, శాంతినగర్, ముత్తుస్వామికాలనీ, వెంకటేశ్వరకాలనీ, చంద్రపురికాలనీ ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 11 నుంచి 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ సాంబశివరావు తెలిపారు.

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో 11 కేవీ నర్సింహనగర్ ఫీడర్ నోమా సబ్‌స్టేషన్ 11 కేవీ /33 పరిధిలోని నర్సింహనగర్, శివ హోటల్, అన్నపూర్ణకాలని, ఎన్టీఆర్‌నగర్, ఎస్ఎస్. నగర్, మీర్‌పేట్, సాయిగార్డెన్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నాగరాజు తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

మేడ్చల్, ఫిబ్రవరి 10: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఏసీపీ బి.శ్రీనివాస్ రెడ్డి కథనం ప్రకారం ...మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం ఎస్.కొండాపూర్‌కు చెందిన నునావత్ రమేశ్ (35) మేడ్చల్‌లో కింది బస్తీలో అద్దె ఇంట్లో భార్య లలిత పిల్లలతో ఉంటున్నాడు.ఆదివారంమద్యం తాగి వచ్చి పిల్లలు, భార్యతో గొడవ పడ్డాడు. సోమవారం ఉదయం తాను నివాసం ఉండే ఇంటికి కొద్ది దూరంలో ఖాళీ ప్రదేశంలో విగత జీవిగా కనిపించాడు. స్థానికులు పోలీసులు సమాచారం అందించగా ఘటనా స్థలానికి ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, సీఐ సత్యనారాయణ చేరుకొని, ప్రాథమికంగా విచారణ జరిపారు. భార్య లలిత, పెద్ద కూతురును పోలీసులు అదుపులోకి తీసుకొని, విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. మృతుడికి లలిత భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

కీసర, ఫిబ్రవరి 10: కీసరలో ఓ గుర్తు తెలియని మృతదేహన్ని పోలీసులు గుర్తించారు. సోమవారం ఉదయం 100 డయల్‌కు ఫోన్ ద్వారా సమాచారం రావడంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లగా అతడు అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుడి వయస్సుకు 35-40 సంవత్సరాల మధ్య ఉంటుందని, అతను గ్రే కలర్ షర్ట్, బ్లూకలర్ జీన్స్ ధరించి ఉన్నాడని, పోలీసులు కేసు నమోదు చేశారు. సమాచారం కోసం 8712662191, 8712662115, 8712662109 ఫోన్ నెంబర్‌లకు సంప్రదించాలని సీఐ శ్రీనివాస్ కోరారు.

'రెడీమిక్స్' ఢీకొని ఇద్దరికి గాయాలు

శామీర్‌పేట, ఫిబ్రవరి 10: రెడీమిక్స్ వాహనం విద్యార్థులపైకి దూసుకురావడంతో గాయాలైన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని అంతాయిపల్లి గ్రామంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... తూంకుంట నుంచి అంతాయపల్లికి వెళ్తున్న రెడీమిక్స్ వాహనం ఎదురుగా వచ్చిన కారును తప్పించబోయి బిట్స్ పిలానీ చౌరస్తా సమీపంలో కళాశాలకు వెళ్లేందుకు రోడ్డు పక్కన నిలబడిన అంతాయపల్లికి చెందిన భవాని, గాయత్రిలపైకి లారీ దూసుకెళ్లింది. ఈ ఘటనలో వారిద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు వారిని చికిత్స నిమిత్తం తరలించారు. గ్రామస్తులు, తోటి విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఆందోళనకారులకు నచ్చచెప్పి ఆందోళన విరమింపజేశారు.

కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కీసర, ఫిబ్రవరి 10: రేవంత్‌రెడ్డి సర్కార్ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ పి. శివబాబు డిమాండ్ చేశారు. సోమవారం కీసరలో అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ ర్యాలీ తీసి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈనెల 20వ తేదీన ఇందిరపార్క్ వద్ద జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలందరు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నారాయణ, సాయిలు, సుదర్శన్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం

మంగమ్మ(ఫైల్)

కీసర, ఫిబ్రవరి 10: ఓ వృద్ధురాలు అదృశ్య మైన ఘటన కీసర పోలీస్‌స్టేషన్‌పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం .. దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలో కుందన్‌పల్లిలోని శ్రీరామలింగేశ్వరకాలనీలో నివాసం ఉండే మం గమ్మ (69) ఇంట్లో ఉంటుంది. సోమవారం నుంచి ఆమె కన్పించకుండా పోయింది. ఆమె కుటుంబీకులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరిస్తాం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 10: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అల్వాల్ మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయాల్లో ప్రజావాణిలో స్థానికులు ఫిర్యాదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఏఎంసీ నరసింహారెడ్డి స్వామి నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డికి ఘన నివాళి

మల్కాజిగిరి: అల్వాల్ డివిజన్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కనకారెడ్డి జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రంగరాజన్‌పై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

చిలుకూరి ఆలయ పూజారి రంగరాజన్‌ను పరామర్శిస్తున్న బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ప్రతినిధులు

రామంతాపూర్,ఫిబ్రవరి 10 : చిలుకూరి బాలాజీ వేంకటేశ్వరస్వామి పూజారి ప్రొఫెసర్ రంగరాజన్‌పై దాడి చేసిన వారిని ప్రభుత్వం వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ బ్రాహ్మిణ్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ న్యాయవాది ఒగిరాల రమేశ్, ప్రధాన కార్యదర్శి గంగు నర్సింహ్మామూర్తి, అర్చక సంఘం ప్రతినిధి భాస్కర భట్ల రామశర్మ డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్నవారు పలువురితో కలిసి ఆయనను సోమవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ: చిల్కూరు బాలజీ ఆలయ ప్రధాన అర్చకులు సౌందర రాజన్‌పై జరిగిన దాడి హేయమైన చర్య ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని అభయ ఆంజనేయ బ్రాహ్మణ సమితి ప్రతినిధులు పాలకుర్తి శేశగిరిరావు, రాపాక రాంబాబు. వేదాంత అప్పలాచారి,డాక్టర్ వెంకట్రావులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునారావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

జాబ్ మేళాతో యువతకు ఉపాధి

జాబ్ మేళాలో మాట్లాడుతున్న ఎంపీడీవో వసంత లక్ష్మి, పాల్గొన్న అధికారులు

మేడ్చల్, ఫిబ్రవరి 10 : డీఆర్డీఏ, ఈజీఎంఎం ఆధ్వర్యంలో జాబేళాలు నిర్వహించి, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నామని ఎంపీడీవో వసంతలక్ష్మి అన్నారు. సోమవారం మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయం జాబ్ మేళా నిర్వహించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్స్ జిల్లా మేనేజర్ దివాకర్ మాట్లాడుతూ జాబేళాకు మొత్తం 208 మంది నిరుద్యోగ యువత హాజరు కాగా అపోలో ఫార్మసీకి 16 మంది, నవత రోడ్డు ట్రాన్స్‌పోర్టుకు 10 మంది, జియో టెక్నాలజీకి 11 మంది, జేడీఎం ఫుడ్ ప్రొడక్ట్ కు 22 మంది, హెచ్ఆర్‌కు 46 మందిని, నిర్మాణ సంస్థ ద్వారా శిక్షణా, ఉపాధి కోసం 40 మంది, ఐసీఐసీఐ 10 మందిని ఎంపికయ్యారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఏపీఎం శేఖర్, సీసీలు, వీవోఏ, మహిళా సమాఖ్య పాలకవర్గం పాల్గొన్నారు.

డ్రగ్స్‌తో భవిష్యత్ అంధకారం

కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ న్యాబ్, టీఎస్ ఎస్‌సీబీ అధికారులు, మేడ్చల్ సీఐ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు

మేడ్చల్, ఫిబ్రవరి 10: డ్రగ్స్ వినియోగంతో విద్యార్థులు భవిష్యత్ అంధకారం చేసుకోవద్దని టీఎస్‌న్యాబ్ డీఎస్పీ సుబ్బిరాంరెడ్డి, సీఐ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ గౌడవెల్లి గ్రామ పరిధిలో హితం ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం సైబర్ సెక్యూరిటీ, డ్రగ్స్ వినియోగంపై జరిగిఏ అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో టీఎస్సీఎస్బీకి చెందిన నరేశ్, మేడ్చల్ సీఐ సత్యనారాయణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వహించాలి

కీసర, ఫిబ్రవరి 10:నాగారం మున్సిపల్ పరిధిలోని భోగారంలోని మున్సిపల్ సిబ్బందికి సోమవారం బట్టలు, నూనె, సబ్బులను కమిషనర్ భాస్కర్‌రెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందికి ప్రతి నెల ప్రభుత్వం నుంచి వచ్చే సరకులను సక్రమంగా అందిస్తామని తెలిపారు. వారివారి ప్రాంతాల్లో విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భోగారం వార్డు కార్యాలయం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బందికి నూన, అయిల్స్, సబ్బులను పంపిణీ చేస్తున్న కమిషనర్ భాస్కర్‌రెడ్డి

బండారి పద్మకు ఘన నివాళి

బండారి పద్మ మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ మంత్రి హరీశ్‌రావు

కాప్రా/ఉప్పల్,ఫిబ్రవరి10:అనారోగ్యంతో మృతి చెందిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారి వదిన బండారి పద్మ పార్థివ దేహాన్ని సైనిక్ పూరిలోని నివాసంలో పలువురు నేతలు సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మొహమ్మద్ అలీ, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే సుభాస్ రెడ్డి ,మాజీ కార్పొరేషన్ చైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు హాజరై నివాళులర్పించారు.

రైతు నిరసన దీక్షకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

బోడుప్పల్, ఫిబ్రవరి 10: రేవంత్ సర్కార్ రైతువ్యతిరేకవి ధానాలను ఎండగడుతూ సోమవారం కొడంగల్ నియోజకవర్గం కోస్గిలో చేపట్టిన రైతు నిరసన దీక్షకు బోడుప్పల్ బీఆర్ఎస్ శ్రేణులు స్వచ్ఛందంగా తరలి వెళ్లారు. మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామా రావు వెంట పాల్గొనేందుకు బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ నివాసానికి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలోబోడుప్పల్ మాజీ మేయర్ సామల బుచ్చిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, స్థానిక నాయకులు రామచం ద్రారెడ్డి, చక్రపాణి గౌడ్, జడగ రమేశ్‌రామ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

కోదండరామాలయంలో ప్రమాణస్వీకారం చేస్తున్న ధర్మకర్తల మండలి సభ్యులు

రామంతాపూర్ , ఫిబ్రవరి 10: రామంతాపూర్‌లోని శ్రీనివాసపురంలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న కోదండరామాలయంలో నూతన పాలక వర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా కంది ఆగిరెడ్డి , ఎక్స్ అఫిషియో మెంబర్‌గా సంతోష్ కిరణ్‌శర్మ, మెంబర్లుగా కందుకూరి నాగరాజు, చేవెళ్ల మల్లయ్య, నాగారం శ్రీనివాసాచారి, తిరుపతి సంపత్, ములుగూరి శ్రీవాణి, వేం.యాకూబ్‌రెడ్డి లను దేవాదాయ శాఖ నుంచి ప్రత్యేక అధికారి ఇన్స్పెక్టర్ ప్రణీత్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అంజయ్య,మాజీ కార్పొరేటర్ ఎం. పరమేశ్వర్‌రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

బోధనలో నూతన సాంకేతిక పద్ధతులు అవలబించాలి

కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 10: బోధనకు నూతన సాంకేతిక పద్ధతులను అనుసంధానించాలని జేఎన్టీయూహెచ్ సీఎస్ఈ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.విశ్వనాథ రాజు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్‌లో ఏఐసీటీఈ, అటల్ సహకారంతో 'డీప్ లర్నింగ్ ఫర్ సోషల్ ఇంపాక్ట్' అనే అంశంపై నిర్వహిస్తున్న అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం సోమవారం ముగిసింది. చివరి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన బోధన నూతన సాంకేతిక పద్ధతులను అవలంభించాలన్నారు.ఎఫ్‌డీపీ నిర్వహించిన కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకనాథం, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ పురుషోత్తమ్, 300 మంది వివిధ కళాశాలలకుచెందినఅధ్యాపకులుఉన్నారు.

క్రీడా పోటీల్లో సెయింట్ పీటర్స్ విద్యార్థులకు పతకాలు

పతకాలు సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న కార్యదర్శి టీవీ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత

మేడ్చల్, ఫిబ్రవరి 10 : బిట్స్ పిలానీ ఆరేలా 2025 పేరుతో నిర్వహించిన క్రీడా పోటీల్లో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. సీఎస్ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వరలక్ష్మి 3వేల మీటర్లు, 400 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకాలు సాధించగా, 100 మీటర్లలో కాంస్య పతాకాన్ని గెలుచుకున్నారు. సీఎస్ఎం ద్వితీయ సంవత్సరం చదువుతున్న అనిల్ 3వేలు మీటర్ల, 5వేల మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకాలు సాధించాడు. క్రీడల్లో ప్రతిభ చూపిన వరలక్ష్మి, అనిల్ ను సోమవారం కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి కళాశాలలో ఘనంగా సన్మానించారు. భవిష్యత్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ సరోజా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్‌రెడ్డి, పీఆర్వో రవి సుధాకర్, పీడీ వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ భూమిలో వేసిన రోడ్డును తొలగించాలి


వెంచర్‌కు ఉపయోగపడేలా వేసుకున్న సీసీ రోడ్డు

మేడ్చల్, ఫిబ్రవరి 10: దేవాదాయశాఖ,చెరువు శిఖం భూమిలో ప్రైవేట్ వెంచర్ వరకు వేసిన రోడ్డును తొలగించాలని మేడ్చల్ మున్సిపాలిటీ అత్వెల్లికి చెందిన మాజీ సర్పం చ్ యాదగిరి సోమవారం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 415లో వెంకటేశ్వర స్వామి ఆలయానికి చెందిన దేవాదాయ శాఖ భూమి ఉందన్నారు. ఆ భూమిలో నుంచి వెంచర్‌కు ఉపయోపగపడేలా సిమెంట్ రోడ్డు వేశారని ఆరోపించారు. ఈ విషయమై విచారణ అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించాలని కోరారు.

రేషన్‌బియ్యం పట్టివేత

ఉప్పల్, ఫిబ్రవరి 10:నిబంధనలకు విరుద్ధంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని సోమవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం .. సోమవారం ఉదయం ఐడీఏ ఉప్పల్‌లోని జెర్సీ కంపెనీ ఎదురుగా గల పార్కింగ్‌ప్లేస్‌లో లారీని నిలిపి ఉంచారు. విశ్వసనీయ సమాచారం మేరకు రాజస్థాన్ రాష్ట్రానికి అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం గల లారీని ఉప్పల్ పోలీసులు తనిఖీ చేశారు. ఈ మేర కు లారీలో అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యం గుర్తించారు. ఈ మేరకు లారీని స్వాధీన చేసుకొని అందులోని 19 టన్నుల బియ్యం పట్టుకున్నారు. లారీ డ్రైవర్ మహ్మద్ అఫ్జల్, సహాయకుడు జంగయ్యను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళ ఆత్మహత్య

ఉప్పల్ ఫిబ్రవరి10: అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక జీహెచ్ఎంసీ కార్మికురాలు ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కందుల శారద(42) జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికురాలు.

ఉప్పల్ భరత్‌నగర్‌లో ఆమె కూతురుతో కలిసి ఉంటున్నది. కందుల శారదకు బీపీ, షుగర్ ఇతర అనారోగ్య సమస్యలతో గత నెల రోజుల నుంచి ఉద్యోగానికి వెళ్లకుండా సెలవు పెట్టి ఇంట్లోనే ఉండి బాధపడుతున్నది. దానికి తోడు ఆర్థిక ఇబ్బందులతో ఆదివారం శారద ఇంట్లో నుంచి బయటకు వెళ్లి ఉప్పల్ నల్లచెరువు లో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి పెద్దకూతురు మంజ ల శ్రావణి ఫిర్యాదు మేరకు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సులో నుంచి కిందపడి మహిళ కు గాయాలు

మల్లాపూర్, ఫిబ్రవరి 10: ఆర్టీసీ బస్సులో నుంచి కిందపడి మహిళకు గాయాలైన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కాప్రా ఎల్లారెడ్డిగూడలో నివాసముంటున్న జిల్లపల్లి జయమ్మ సోమవారం తన స్వగ్రామం భువనగిరికి వెళ్లేందుకు ఈసీఐఎల్ బస్ స్టాండ్‌కు చేరుకుంది. అఫ్జల్‌గంజ్ వెళ్లే బుస్సు ఎక్కింది. తాను వెళ్లే బస్సుకాదని తెలుసుకొని బస్సు వెనక నుంచి దిగుతుండగా అదుపు తప్పిపడిపోయింది. దీంతో వెనక బస్సు టైర్లు ఎడమ చేతిపై నుంచి వెళ్లాయి స్థానికులు వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి జయమ్మను ఈసీఐఎల్‌లోని ప్రైవేటు దవాఖానలో చేర్పించారు. బస్సు డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని జయమ్మ కుమారుడు సాయికుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలను పరిష్కరించండి

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 10 : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని శ్మశాన వాటికల్లో సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను కోరారు. సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ విభాగాల అధికారులు, కార్పొరేటర్లతో ఎమ్మెల్యే కృష్ణారావు సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్ని మతాల శశానవాటికలను పరిశీలించామని.. సమస్యలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు శ్మశాన వాటికల లో 60 శాతం పనులు పూర్తి చేశామని, మిగిలిన పనులు పూర్తి కాలేదన్నారు. పనులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత పనులకు నిధులు తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, సబిహా గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, శ్రవణ్ కుమార్, జిహెచ్ఎంసి ఎస్ ఈ చిన్నారెడ్డి, ఈ ఈ లు గోవర్ధన్ శ్రీనివాస్, డి ఈ లు, ఏఈలు, హార్టికల్చర్, ఎలక్ట్రికల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

కొంపల్లిలో యూజీడీ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, తదితరులు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 10 : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని ఛాంద్ర విలాస్, సిల్వర్ లీఫ్, అపర్ణ పాల్మ్ గ్రోవ్స్, రాయల్ పార్క్-2, వడ్డేర బస్తీ ప్రాంతాల్లో రూ.1.2 కోట్లతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీపనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధిలో మౌలిక సదుపాయాల ప్రాధాన్యత ఉంటుందని, ప్రజలకు మెరుగైన పారిశుధ్య నీటి పారుదల సౌకర్యాలను అందించడానికి ఈ ప్రాజెక్టు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రజలకు అధునాతన వసతులు అందించేందుకు తాను అన్నివిధాల కృషి చేస్తున్నానని అన్నారు. త్వరితగతిన ఈ పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే గారు ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేవేందర్ యాదవ్, రవీందర్ యాదవ్, వినోద్, ప్రవీణ్ రావు, డప్పు కిరణ్, లక్మణ్, సంగీత రెడ్డి, కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు.

16నుంచి మల్లికార్జున స్వామి జాతర

కీసర, ఫిబ్రవరి 10: కీసరలోని శ్రీ భ్రమరాంభిక కేతమ్మ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈనెల 16వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు జాతరను నిర్వహిస్తు న్నామని యాదవ సంఘం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి జాతరను విజయవంతం చేయాలని కోరారు.

గంజాయి విక్రేత అరెస్టు

గంజాయితో పట్టుబడిన చింత శివకుమార్

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 10: గంజాయి విక్రయిస్తున్న యువకున్ని అరెస్ట్ గంజాయిని స్వాధీనం చేసుకున్న ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ గుంటిగూడెంకు చెందిన చింత శివకుమార్ (24) మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. అతనికి రెండు సంవత్సరాల క్రితం గంజాయి అలవాటు అయింది. దీం తో దూల్‌పేట్‌లో గుర్తుతెలియని వ్యక్తుల నుంచి గంజాయి తీసుకువచ్చి అధిక ధరకు అమ్ముతున్నాడు. విషయం తెలుసుకున్న ఘట్‌కేసర్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

PUBLIC NOTICE

The General public are here by informed that my client Baikadi Pentaiah, S/o. Baikadi Ramaiah, Aged 53 years, Occ: Govt. Employee, H.No. 1-1-132/3, Kapra Gandhi Nagar, Near Government School, Kapra Mandal, Medchal-Malkajgiri District is the absolute owner and possessor of land adm. Ac. 0-33 gts. in Sy.No. 55/ /1, situated at Aliabad Villages, Shamirpet Mandal, Medchal-Malkajgiri District and in Fraudulent manner Bytapally Surya Prakash Rao obtained AGPA No. 568/2022, Dt: 29-06-2022 over said property later in collusion with Bandaru Srinivas created void Sale Deed No. 10/2025, Dt: 08-01-2025 in his favour and now said Bandaru Srinivas is trying to create litigation over said property.

Therefore, the General public are hereby informed and cautioned not to entertain into any Transaction/ Sale Deed / AGPA / Mortgage/ lease etc., from said Bandaru Srinivas as my client is taking legal steps in the Court of law failing which, if any person enters any transaction with said Bandaru Srinivas it will be deemed at your own risk.

Sd/- PAVAN KUMAR PALAKURTHI, Advocate
Off: G-2, Ganesh Nilayam, Beside Medchal Court at Medchal,
Ph: 9948291871.